శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి 30, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 60.655టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 525, పెన్నా డెల్టా 500 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.112 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన అమలు వివరాలు తెలియజేయండి

లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త : నెల్లూరు ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (PMVBRY) ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రాల వారీగా ఆంధ్రప్రదేశ్‌తో సహా అమలు స్థితి తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సదరు పథకం అమలు కోసం కేటాయించిన, విడుదల చేసిన మొత్తం నిధుల వివరాలు, ఈ పథకం కింద ప్రస్తుతం సహాయం పొందుతున్న వారి సంఖ్య, జాతీయ ఉత్పాదక మిషన్ అమలులో ఈ పథకం ఇప్పటివరకు చూపిన ప్రభావం వంటి అంశాలపై వివరాలు కోరారు. పి.ఎం.వి.బి.ఆర్.వై పథకం కింద లభించే ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం, అన్ని రంగాలలో, ముఖ్యంగా ఉత్పాదక రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ఉపాధి కల్పనను ప్రోత్సహించడానికి, ఉపాధి అవకాశాలను పెంచడానికి, సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పి.ఎం.వి.బి.ఆర్.వై అనే పేరుతో ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని 15 ఆగస్టు 2025న ప్రారంభించిందన్నారు. ఈ పథకానికి 01.08.2025 నుండి 31.07.2027 వరకు రెండు సంవత్సరాల రిజిస్ట్రేషన్ కాలపరిమితి ఉండగా, 99,446 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద 2 సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ పథకం డిమాండ్ ఆధారితమైనదని, అందువల్ల, ఆంధ్రప్రదేశ్‌తో సహా ఏ రాష్ట్రానికి/కేంద్రపాలిత ప్రాంతానికి ముందుగా నిర్దేశించిన ఆర్థిక కేటాయింపులు లేవన్నారు. మార్చి 24వ తేదీ నాటికి, దేశవ్యాప్తంగా ఈ పథకం కింద 5.07 లక్షల సంస్థలు నమోదు చేసుకోగా ఆంధ్రప్రదేశ్‌లో 16,912 సంస్థలు నమోదు అయ్యాయన్నారు. ఈ పథకం నిబంధనలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. దాంతోపాటు రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశాల ద్వారా EPFO, ESIC, CLC అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి వర్క్‌షాప్‌లు, వెబినార్‌లు, వాటాదారుల సమావేశాలను నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ పథకానికి సంబంధించిన అన్ని ప్రక్రియలను సులభతరం చేయడానికి, లబ్ధిదారులను, రంగాల వారీగా పురోగతిని పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక పోర్టల్ pmvbry.epfindia.gov.in అందుబాటులో ఉందన్నారు.

అమరావతిపై విషం చిమ్ముతున్నారు

జగన్ పై మంత్రి నారాయణ ఫైర్

నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు నగరంలోని 53, 54వ డివిజన్లలో మంత్రి నారాయణ పర్యటించారు..అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ నేతలు అమరావతిపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు గతంలో అసెంబ్లీ సాక్షిగా రాజధానికి 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన జగన్, అధికారంలోకి రాగానే మాట తప్పి ఖిమూడు ముక్కలాటఖి ఆడారని, భూములిచ్చిన రైతులను కంచెలేసి బంధించి మహిళలపై బూటు కాళ్లతో దౌర్జన్యం చేయించారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వరల్డ్ బ్యాంక్ ADB (15,000 కోట్లు), హడ్కో (11,000 కోట్లు), నాబార్డు (7,500 కోట్లు) నిధులు సమకూర్చుకుని రాజధాని నిర్మాణాన్ని శరవేగంగా చేపడుతుంటే, అది చూసి ఓర్వలేక జగన్, బొత్స, సజ్జల వంటి నేతలు పరస్పర విరుద్ధమైన స్టేట్మెంట్లు ఇస్తున్నారని విమర్శించారు. జగన్ అమరావతిపై తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, ప్రజలను గందరగోళానికి గురిచేయడం మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ఆ 11 సీట్లు కూడా రావని ఘాటుగా హెచ్చరించారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- జిల్లాలో 197 తాగునీటి పనులకు రూ. 103.38 కోట్లు మంజూరు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షితమైన తాగునీరు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త జిల్లాలో తాగునీటి ఎద్దడిని పూర్తిగా నివారించేందుకు 197 తాగునీటి పనులకు రూ. 103.38 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డెవలప్‌మెంటు పథకంలో భాగంగా పూర్వోదక స్కీమ్ (జల్‌జీవన్ పథకం) అనుసంధానంతో ఈ నిధులను జిల్లాలోని తాగునీటి పథకాలకు కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్న గ్రామాల్లో తాగునీటి పథకాల రిపేర్లు, ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ఏర్పాటు, ఓవర్‌హెడ్ ట్యాంకుల రిపేర్లు, నూతన ట్యాంకుల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న సమగ్ర గ్రామీణ నీటి పథకాలను పునరుద్ధరించుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి ఇంటికి కూడా సురక్షితమైన మంచినీటిని అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నింటిని కూడా 2026 డిసెంబరులోగా పూర్తి చేసేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో 36 పనులకు 13.43 కోట్లు, గూడూరు నియోజకవర్గంలో 16 పనులకు 7.44 కోట్లు, కావలి నియోజవర్గంలో 2 పనులకు 14.76 కోట్లు, కోవూరులో 34 పనులకు 22.26 కోట్లు, నెల్లూరు రూరల్ 13 పనులకు 4.11 కోట్లు, సర్వేపల్లి 44 పనులకు 13.26 కోట్లు, ఉదయగిరి 40 పనులకు 23.72 కోట్లు, వెంకటగిరి 12 పనులకు 4.36 కోట్లు మొత్తం 103.38 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.

ఏప్రిల్ 1న సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1వ తేదీన నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- సీఎం టూర్ షెడ్యూల్ ఏప్రిల్ 1వ తేదీ (బుధవారం) ఉదయం 10.00 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని నివాసం వద్ద హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి, ఉదయం 11.00 గంటలకు వింజమూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 11.10 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 11.15 గంటలకు వింజమూరు నార్త్ ఎస్సీ కాలనీలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.35 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11.37 గంటలకు పాతూరు చెరువు బండకు చేరుకుని లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారు. మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రజా వేదిక వద్ద నిర్వహించే సమావేశంలో పాల్గొని, మధ్యాహ్నం 1.40 గంటల వరకు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 1.40 నుండి 2.10 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి 2.15 గంటలకు కేడర్ సమావేశ వేదికకు చేరుకుని, 2.15 నుండి 3.45 గంటల వరకు సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3.55 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని హెలి కాప్టర్ ద్వారా కడప జిల్లా ఒంటిమిట్టకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నాయుడుపేటలో సీఎం చంద్రబాబు పర్యటన గ్రాండ్ సక్సెస్

- కార్పొరేట్ స్థాయిలో టిడ్కో గృహాల నిర్మాణం
- మంత్రి నారాయణ వెల్లడి
- అసంపూర్తిగా ఉన్న టిడ్కో ప్రాజెక్టుల కోసం రూ.4,400 కోట్లు కేటాయింపు
- గతంలో డబ్బులు కట్టి ఇళ్లు రాని 83,869 మందికి 173 కోట్లు రీఫండ్

నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త-వైద్యం తిరుపతి జిల్లా నాయుడుపేటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతమైంది. పేదల సొంతింటి కల సాకారమైంది. సభలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన టిడ్కో ప్రాజెక్టును సీఎం చంద్రబాబు చొరవతో 4,400 కోట్లతో పునరుద్ధరించి, పేదలకు గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇళ్లను అందిస్తున్నామని ప్రకటించారు.

గతంలో డబ్బులు చెల్లించి ఇళ్లు రాని 83,869 మంది బాధితులకు 173 కోట్లు రీఫండ్ చేయడం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు చేయిస్తామని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

రైతు నుండి ప్రతీ ధాన్యంగింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రైతులను ఇబ్బందిపెట్టే రైసుమిల్లర్లపై కఠిన చర్యలు చేపడతాం
- ఈఏడాది 2.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేసేందుకు చర్యలు
- వైకాపా హయాంలో రైతుల నగదు దారిమళ్లింపు
- జిల్లాలో ఒక్కధాన్యం గింజనుకూడా కొనుగోలుచేయని నాటి జగన్ ప్రభుత్వం
- రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

కోవూరు, మార్చి 30, ప్రభాతవార్త రైతుల వద్ద నుండి చిరవి దాన్యం గింజన కూడా కొనుగోలు చేయ్యాలనేదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నెల్లూరు జిల్లా లోని కోవూరు నియోజకవర్గంలోని ఇనమడుగు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భగా వారు స్థానిక ప్రజలు, రైతులతో మాట్లాడి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ధాన్యం కోనుగోలులో ఎదురైయ్యే సమస్యలు, నగదు చెల్లింపు తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకుని తేమశాతం కొలతను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతు వ్యవస్థల్లో పొరపాటు వలన రైతులు కన్నీరు పెట్ట కూడాదనే తమ ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. జిల్లాలో సాగుచాలా ప్రత్యేకమైనదని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పొల్చితే 40 రోజుల పైగా దిగుబడి ఆలస్యంగా వస్తుందన్నారు. జిల్లాలో ధాన్యంకొనుగోలు అంశంలో వ్యవస్థలను మెరుగుపరుస్తున్నామన్నారు. గత ఏడాది 75వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ఈ ఏడాది 2 నుండి 2.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నానమన్నారు. రైతులు అందరూ ప్రభుత్వానికే దాన్యం అమ్మాలని సూచించారు. తాము సేకరించిన ధాన్యాన్ని ప్రాసెస్‌చేసి వివిధ పథకాల కింద ప్రంపిణీచేయటం జరుగుతుందని, ప్రతి బస్తాపై రైతుపేరు, ఎక్కడ పండింది అనే వివరాలు ఉండేలా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటుచేసి రైతుకు తగిన గౌరవం కల్పిస్తున్నామన్నారు. రైతు నుండి దాన్యం కొనుగోలు చేసిన 8 గంటల్లోనే నగదు వారికి అందేలా చర్యలు తీసుకున్నామన్ని, రైతులు వారికి ఇష్టమెచ్చిన మిల్లుల్లో ధాన్యంఆడించుకునేందుకు అన్నీ చర్యలు తీసుకున్నామని, ఎవ్వరు ఆదైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అలాగే మిల్లర్లు వెంటనే బ్యాంకులకు గ్యారంటీ ఇవ్వాలని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లలమై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల తేమ సమస్యను నివారించేదుకు 22శాతం తేమ ఉన్నా ధాన్యంకొనుగోలు చేసేలా ఆదేశాలివ్వటం జరిగిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే సౌలభ్యం కూటమి ప్రభుత్వ కల్పించిందన్నారు. నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో 1674 కోట్ల రూపాయల నగదు రైతులకు చెల్లించకుండా ఇతర పథకాలకు మళ్లించారన్నారు. తాము అధికారంలోకి రాగానే ఆ బకాయిలను చెల్లించే బాధ్యత తీసుకున్నామని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 29లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంకోలుగోలు చేస్తే నేడుకూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 34లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేసి రికార్డు సృష్టించామన్నారు. ఇప్పటి వరకు రూ.160కోట్ల నగదును రైతులను జమచేశామని , మిగిలినవారికి కూడా త్వరిత గతిన నగదు అందేలా చేస్తామన్నారు. రైతులను జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తీవ్రంగా మెసగించారని, జిల్లాలో 82 కోట్ల మేర ధాన్య కొనుగోలులో అవినీతికిపాల్పడారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ తమ ప్రాంతానికి విచ్చేసి రైతులతో ముఖాముఖీ నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. రైతులు ఎవ్వరూ అదైర్య పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తోలుత స్థానిక రైతులు, కూటమి నాయకులు మంత్రి , ఎమ్మెల్యేలకు భారీ ఘజమాలలతో భారీ స్వాగతం పలిపారు. అనంతరం శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మెగిలి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్‌కార్యాలయంలో

మంత్రి 'ఆనం' సమీక్షా సమావేశం

ఆత్మకూరు, మార్చి 30, ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో పి4 కార్యక్రమం, నియోజకవర్గ ప్రగతిపై రాష్ట్ర దేవాదాయ -ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం ఆయా శాఖల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పేదరిక నిర్మూలన దిశగా గత ఏడాది పి4కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రజలకు, పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐల సహకారంతో రాష్ట్రంలో పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమం కొనసాగుతుందని, పి4 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయంపెంచాలని , అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు తక్షణ ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక వెనుకబాటు ఉండకూడదని అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా పి4 అమలు చేస్తున్నా మన్నారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి సమయపాలనతో పనిచేయాలన్నారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పి4ద్వారా గ్రామ, పట్టణ స్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పి4ను సమర్ధవంతంగా వినియోగించాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పి4 ద్వారా పనుల ప్రణాళిక,అమలు, ఫలితాలపై ముందస్తు సమీక్ష అవసరమన్నారు. పనుల ప్రారంభానికి ముందే స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళిక కీలకమన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత ధికారులదేనని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక - పరిష్కార వేదికకు 264 అర్జీలు

- నిర్ణీత గడువు లోపు అర్జీలను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల, డిఆర్ఓ విజయ్ కుమార్, నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి అనూష, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలుగు గంగ (ఎల్ఎ) అధికారి వంశీకృష్ణ తెలుగు గంగ స్పెషల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీ దారులకు సవివరంగా వివరించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు 264 అర్జీలు.. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే పరిష్కార వేదికకు మొత్తం 264 అర్జీలు రాగా దాంట్లో రెవెన్యూ 99 మున్సిపల్ శాఖ 35,పోలీస్ శాఖ 21, పంచాయతీ పోలీస్ శాఖ 21, పంచాయతీ రాజ్ 13, సర్వే 13 తదితర శాఖలు మరిన్ని ఉన్నాయి.

ఘనంగా కార్పోరేషన్ కార్యాలయంలో పి-4 వార్షికోత్సవ వేడుకలు

2047కి రాష్ట్రంలో పేదరిక నిర్మూళనే మా ప్రభుత్వ లక్ష్యం

పేదల జీవన ప్రమాణాలను మెరుగుకే పి-4

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 30 ప్రభాతవార్త : ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో మార్గదర్శికంగా బంగారు కుటుంబం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన సందర్భంగా సోమవారం నెల్లూరు కార్పోరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ హాలులో మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తొలుత జ్యోతి ప్రజ్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలనే మహోన్నత ఉద్దేశంతో పి-4ని ప్రవేశపెట్టామన్నారు. అట్టడుగు వర్గాల ఆర్తిక స్థితిగతుల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌లో భాగంగా పి-4 అని వివరించారు. వెల్త్, హెల్త్ హ్యాపినెస్ అనే పది సూత్రాలతో ముందుకు వెలుతున్నారన్నారు. 2047కి రాష్ట్రంలో పేదరిక నిర్మూళనే మా ప్రభుత్వ లక్ష్యం అని కొనియాడారు. పదిశాతం మందిని బిలోప్రాపర్టీలో ఉన్న 20శాతం మందికి అండగా నిలపాలన్నదే సిఎం ఆశయం అని తెలిపారు. సిటిలో 9వేల 959 బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. అందులో 503మంది ప్రయోజనం కోసం మార్గదర్శకులుగా ముందుకు వచ్చారన్నారు. నవజీనవ్‌సంస్థ డిప్యూటి మేయర్ తహసీన్ ఇంతియాజ్, షేక్‌బాషాలను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎన్‌సిసి, నా పిల్లల సహకారంతో వీఆర్ప్ స్కూల్స్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్దం చేశామని గుర్తు చేశారు. మంత్రి పిల్లలు 8వేల సైకిళ్లను పేదపిల్లలకు ఉచితంగా ఇచ్చి మార్గదర్శకులుగా నిలిచారని చెప్పుకొచ్చారు. రూ.150కోట్లు సీఎస్ఆర్ ఫండ్స్ స్కూల్స్‌కు ఖర్చుపుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఓ.కమిషనర్ నందన్, డిప్యూటి డైరెకటర్ మాదురి, మేయర్ సుజాత అశోక్, డిప్యూటి మేయర్లు తహసీన్ ఇంతియాజ్, రూప్‌కుమార్ యాదవ్, బంగారు కటుంబాలు పాల్గొన్నారు.

అల్లూరు రోడ్ ఆర్ఓబి పనులు తక్షణం ప్రారంభించాలి

బిట్రగుంట మార్చి 30 ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలోని అనంతవరం సమీపంలో ఎన్‌హెచ్16 పై ఉన్న అల్లూరు రోడ్-బిట్రగుంట రైల్వే క్రాసింగ్ (ఎల్‌సీ నెం.144) వద్ద ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని తక్షణం ప్రారంభించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్, సోమవారం నేరుగా లేఖ సమర్పించారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు యాదవ్ మాట్లాడుతూ, అల్లూరు రోడ్ రైల్వే గేట్ వద్ద చాలా కాలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొని ఉందన్నారు. కోల్కతా-చెన్నై జాతీయ రహదారి మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఎన్‌హెచ్16 పై ఈ రైల్వే క్రాసింగ్ ఉండటంతో, గేట్ మూసివేసే ప్రతిసారీ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా స్థానిక ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వాహనాలు, అలాగే అత్యవసర సేవల వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో వచ్చిన సమాధానాల ప్రకారం ఈ ఆర్ఓబి ఇప్పటికే మంజూరు కావడంతో పాటు, అలైన్‌మెంట్ ప్లాన్ మరియు జనరల్ అరేంజ్‌మెంట్ డ్రాయింగ్ కూడా ఖరారైందని, అయినప్పటికీ ఇప్పటి వరకు భౌతిక పనులు ప్రారంభం కాకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం, ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాజెక్టును ఇకపై మరింత ఆలస్యం చేయరాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, ఎన్ హెచ్ఎఐ, రైల్వే శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంబంధిత అధికారులతో తక్షణం సమన్వయం చేసి, పెండింగ్‌లో ఉన్న ఫైల్ స్థాయి విభాగాల మధ్య సమస్యలను పరిష్కరించాలని ఎంపి కోరారు. అలాగే, పనుల ప్రారంభానికి స్పష్టమైన గడువు నిర్ణయించి, వీలైనంత త్వరగా స్థలంలో భౌతిక పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ఎన్ హెచ్ఎఐ చైర్మన్ సంతో

రాపూరు ఉపాధ్యాయులకు సృజనా అవార్డులు

రాపూరు,మార్చి30ప్రభాతవార్త : మండలానికి చెందిన కోలా వెంకటనాగేశ్వర రావు, ధర్మపత్ని జి.లక్ష్మీప్రసన్న వృత్తిరిత్యా ఉపాధ్యాయులు కాగా నెల్లూరులోని సృజనా సాహిత్య సంస్కృతిక వేదిక వారు ఉత్తమ కవితలు రచించిన వీరికి నెల్లూరులోని టౌన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. సృజనా వారు నిర్వహించిన కవితా పోటీలలో ఈ భార్యా, భర్తలు ఇద్దరు రచించిన కవితలు అవార్డులకు ఎంపిక కావడంతో వీరికి జ్ఞాపిక, ప్రశంసా పత్రాములతో పాటు, శాలువా కప్పి సత్కారం నిర్వహించారు. కోలా నాగేశ్వర రావు రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాగా ఆయన శ్రీమతి జి. లక్ష్మీ ప్రసన్న సిద్దవరం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు, వీరు వృత్తితో పాటు ప్రవత్తిగా రచనా రంగంలోను రాణించడం వీరి ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ అవార్డుల పంపిణీలో మాజీ ఏమ్మెల్యేలు కోమ్మి లక్ష్మయ్య నాయుడు, కంభం విజయ రామి రెడ్డి, నిర్వాహకులు దూడల రాధాకృష్ణ, జిల్లా రిజిస్టార్ ప్రసన్న లక్ష్మీ, నాగేశ్వరి, పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాద బాధితులకు మేకపాటి ఆర్థిక సాయం

వింజమూరు, మార్చి 30, ప్రభాతవార్త : మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన ఉదయ గిరి నియోజకవర్గానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఒక లక్ష యాభై వేల రూపాయలు వంతున ఆర్థిక సాయాన్ని అందజేశారు. నియోజకవర్గానికి చెందిన దుత్తలూరు మండలానికి చెందిన వెంకటంపేట గ్రామ నివాసి తలపల పోలమ్మ గాయపడగా పది వేల రూపాయలు అందజేశారు. అలాగే మండల నాయుడు పల్లె గ్రామానికి చెందిన గుండ్లపల్లి వెంకటేశ్వర్లు మృతి చెందగా వారి కుటుంబానికి రూ.1,50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా కలిగిరి మండలం నాగసముద్రం బిట్-2 నకు చెందిన ఆత్మకూరు చిన్నయ్య మృతి చెందగా వారి కుటుంబానికి ఒక లక్ష యాభై వేల రూపాయలు వంతున అందజేశారు. అలాగే కొండాపురం మండలంకు చెందిన నర్సింగ్ ప్రభావతి కుమార్తె చైత్ర బస్సు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబానికి ఒక లక్ష యాభై వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బాధితులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల రూపాయలను తక్షణ సహాయంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాస్‌రెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పాలూరు మాల్యాద్రిరెడ్డి, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, దుత్తలూరు మండల కన్వీనర్ వాసుపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కొండాపురం కన్వీనర్ రవీంద్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటింగ్ వింగ్ అధ్యక్షులు అంకినపల్లి నరసింహారెడ్డి, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, విజయ్ కృష్ణారెడ్డి, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

కావలి, మార్చి 30 ప్రభాతవార్త : పండి మొత్తం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి బోనస్ క్వింటాకు రూ.650లు తక్షణం చెల్లించాలని కావలి ఏరియా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం కావలి ఆర్డీఓకి వినతిపత్రం అందజేసి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి మాట్లాడారు. కావలి, బోగోలు, జలదంకి తదితర మండలాల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లర్లు, దళారులు తక్కువ రేట్లకు కొని దోచుకుంటున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అర్భాటంగా ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పి దళారులకు, మిల్లర్లకు పెడుతున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు తెరిచిన నిబంధనల పేరుతో రైతులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారన్నారు. దళారులు, మిల్లర్లు రైతుల వద్ద తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి రైతుల పేరుతో రెండు రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. ఒక పుటికి షుగర్‌లెస్ 5వేలు, కెఎన్ఎం రూ.4500, బిపిటి 3500 తగ్గించి రైతులను దోచుకుంఉటన్నారన్నారు. పుట్టి దాన్యానికి 100, 120, 150రుపాయలు చొప్పున తరగు పేరుతో దోచుకుంటున్నారన్నారు. వీటిని ప్రభుత్వం తక్షణం అరికట్టి 650రుపాయలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కావలి జలదంకి మండల రైతు సంఘం నాయకులు ఎం.రాధాక్రిష్ణయ్య, గడ్డం మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపైన లక్ష్మీనరసింహస్వామి

కలువాయి మార్చి 30 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం దేవస్థానం నందు సుప్రభాత సేవతో ప్రారంభమై వేదద్యి ప్రభంద పారాయణం,ఆరాధాన తీర్థ ప్రసాద గోష్టి ,చిన్న శేష వాహన సేవ ద్వజారోహణం మహా కుంభ స్థాపన, చుతష్టానార్చనలు, అగ్ని ప్రతిష్ట, లఘు పూర్ణాహుతి,కార్యక్రమాలు నిర్వహించగా సాయింత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మూల మంత్ర హవనములు,లఘుపూ ర్ణాహుతి నిర్వహించగా పెద్ద శేషవాహనంపై శ్రీ లక్ష్మీనరసింహస్వామిని విశేషంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో రథోత్సవం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి,విజయలక్ష్మీ దంపతులు ఆద్వర్యంలో నిర్వహించిన ఉభయకర్తలుగా కుంజేటి రాజశేఖర్, విజయమ్మ,కొలపర్తి సురేంద్రబాబు, సుభాషిణి,కలువాయి జయకుమార్,ధనలక్ష్మీ,మునపాల నరసి ంహారెడ్డి, సుజాత మ్మ, కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహారించారు.

వినాయక కాలనీకి కరెంటు లైన్ వేయాలి

కావలి, మార్చి 30 ప్రభాతవార్త : కావలి పట్టణం 16వ వార్డు ముసునూరు వినాయక కాలనీకి కరెంటు లైన్ వేయాలని సోమవారం సిపిఎం నాయకులు వినతిపత్రం ఆర్డీఓకు అందజేశారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ వినాయక కాలనీ ఏర్పడి సుమారు 15ఏళ్ళు కావస్తున్నా కరెంటు సౌకర్యం లేక చీకటిలోనే జీవిస్తున ్నారని తెలిపారు. చీకటిలో విషపురుగుల భయంతో ప్రాణా లను గుప్పిట్లో పెట్టుకొని జీవిస్తున్నారన్నారు. ఇక్కడ నివసించే వారందరూ నిరుపేదలని రోజువారి కూలీపనులు చేసుకొని భ్రతుకుతున్నారని పేర్కొన్నారు. కరెంటు సౌకర్యం కల్పించి వారి కష్టాలను తొలగించాలని సంబంధిత అదికారులను కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఊకదంపడు ఉపన్యాసాలను మాని ప్రజలకు పనికివచ్చే పనులేమైనా ఉంటే చేపట్టాలని తెలిపారు. ఈ కాలనీకి కరెంటు సౌకర్యం ఇప్పటికైనా కల్పించకుండా ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు క్రిష్ణమోహన్, జి.మదుసూదన్‌రావు, ఎస్‌కె.షబీరా తదితరులు పాల్గొన్నారు.

కావలి డివిజన్‌లో గ్రావెల్ మాఫియాలను అరికట్టాలి

కావలి, మార్చి 30 ప్రభాతవార్త : కావలి డివిజన్‌లో గ్రావెల్ మాఫియాను అరికట్టాలని దళిత సంఘర్షన సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి ఆర్డీఓ ఎలీషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రాజువారి చింతలపాలెం నుంచి కావలికి రియల్ ఏస్టెట్‌కి 50లారీలు వరకు గ్రావెల్ తీసుకొని వస్తున్నారని వందలాది ఎకరాల భూములు పనికి రాకుండా పోతున్నాయని తెలిపారు. పేదలకు చెందాల్సిన భూముల్లో రియల్టర్లు రెవెన్యూ అధికారులను లోబరుకొని గ్రావెల్ తవ్వుతున్నారని తెలిపారు. రాజువారిచింతలపాలెం నుంచి 3జేసిబిలు, 50లారీలతో గ్రావెల్ తవ్వుతున్నారని తెలిపారు. ఎవరిని లెక్కచేయడం లేదన్నారు. తిప్పదగ్గర పోలీస్‌స్టేషన్ ముందు గిరిజన పాఠశాలకు చెందిన స్థలాల్లో గ్రావెల్ తవ్వుతున్నారని అడిగేవారే లేరని తెలిపారు. కలెక్టర్‌కు చెప్పినా ఈ స్థలం మాది ఆకదని ఒకరి మీద ఒకరు చెప్పుకొంటూ థియోటరట్లలో గ్రావెల్స్‌ను తరలిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ నిర్లక్ష్యం వల్ల చిన్నపిల్లలు చనిపోతున్నారని తెలిపారు. పాఠశాల ముందు తవ్వుతుండడం వల్ల పిల్లలకు ప్రమాదం జరిగితే తహశీల్దార్ కార్యాలయం ముందు ఖననం చేస్తామని తెలిపారు. రెవెన్యూ అధికారులు డబ్బులకు ఆశపడి రియల్ ఏస్టేట్‌కు దాసోహం అవుతున్నారని తెలిపారు. బోగోలు చుట్టు పక్కల రియల్‌ఏస్టేట్ ఉందని తెలిపారు. రాజువారిచింతలపాలెం బోగోలు రియల్ ఏస్టేట్ వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులకు పోన్ చేసి ఒక్క లారీని కనపడినా ఆర్‌డిఓ సీల్ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో శెట్టిపల్లి హరినాథన్, సి.నరసింహరావు, ముక్కు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు :ఎమ్మెల్యే

కొడవలూరు మార్చి 30 ప్రభాతవార్త : మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకుంటున్నాయి. గుండాలమ్మపాలెం గ్రామంలో రూ.87 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించగా, బసవాయపాలెం గ్రామంలో పంచాయితీ కారాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలతో చేపట్టిన పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరై పనులను ప్రారంభించారు. గ్రామస్థులు, నాయకులు మంగళ వాయిద్యాల నడుమ ఆమెకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. రహదారులు, పంచాయితీ కార్యాలయాలు, తాగునీటి సదుపాయాలు వంటి అవసరాలను దశలవారీగా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. రైతులకు మద్దతు ధరలు, కొనుగోలు సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవన్ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్లు నాయుడు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, సర్పంచ్ పెల్లేటి రజిని, కరకటి మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ పెల్లేటి సతీష్ కుమార్, కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి, కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, పంచ.శ్రీనివాసులు, వినీల్ రెడ్డి, కోవూరు వెంకీ, మైనార్టీ నాయకుడు బాచి, బద్దిపూడి సూర్య,మహిళా అధ్యక్షురాలు మల్లి నిర్మల, షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

పదోవ తరగతిలో 228 మంది గైరు హాజరు

మనుబోలు మార్చి 31 ప్రభాతవార్త : జిల్లాలో ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి బాలాజి రావు అన్నారు. సోమవారం ఆయన మనుబోలు బాలుర ,బాలికల హైస్కూల్‌లోలని పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆఖస్మిక తనీఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోమవారం జరిగిన సోషల్ పరీక్షలకు మొత్తం 28 వేల రెండు మంది విద్యార్థులు పరీక్ష రాయాలసి ఉండగా ఇందులో 27 వేల 774 మంది విద్యార్థులు హాజరయ్యారు. 228 మంది విద్యార్థులు గైరు హాజరయ్యారని ఆయన వివరించారు. జిల్లాలో 9 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను ఒక ఓపెన్ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనీఖి చేశామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటన జరగలేదన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఇన్విజలేటర్లు అవకతవకలకు పాలుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని వసతులు ఉన్నాయన్నారు. అన్ని చోట్లు 144 సెక్షన్‌ను విధించామన్నారు. ఎక్కడైనా కాపీలు జరిగితే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆయన చీప్ ఆప్ సూపరిండెంట్‌లు లక్ష్మీనారాయణ ,శ్రీనివాసులు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, రాజేష్‌లకు తగిన సూచనలు సలహాలు అందజేశారు. పరీక్షలు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈఒ నరేష్‌కుమార్ ఉన్నారు.

ఐసీయూలో నెలల పాప కన్నీటి రోధన

– దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రులు ఎదురు చూపులు

ఉదయగిరి, మార్చి 30, ప్రభాతవార్త : రెక్కాడితే గాని డొక్కాడని కష్టంపల్లి గ్రామానికి చెందిన కనుమూరి శశిరేఖ భర్త సాల్మన్ ఎస్సీ కాలనీలో ఆనంద జీవితంలో కన్నీటి గాధ ఛాయలు అలుముకున్నాయి. 7 నెలలకే బాబు పుట్టాడు ఆ బాబు 700 గ్రాములతో పుట్టడంతో తల్లికి పుత్ర శోకం మిగిలింది.వైద్యం నిమిత్తం నెల్లూరు ప్రైమ్ హాస్పిటల్ ఇప్పటికే నాలుగు లక్షల 50 వేలు ఖర్చు చేశారని చేసేం దుకు ఆ తల్లిదండ్రులు శక్తి సరిపోక దాతల ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తల్లిదండ్రుల ఆవేదన ఇప్పటికే ముగ్గురు శిష్యులకు జన్మను ఇచ్చామని ఇంత వరకు ఎవరు బ్రతకలేదని ఏడు నెలలకే ఈ పుట్టిన ఈ బాబును బ్రతికించేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ అధిక మొత్తంలో వడ్డీతో నగదును తీసుకువచ్చి మెరుగైన వైద్యం అందించామని ఇకపై నుండి నెల రోజులు ఆసుపత్రిలో బాబుకు చికిత్స అందాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. దాతలు మా కన్నీటి గాధను విని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాబును రక్షించాలని తల్లిదండ్రులు కన్నీటి గాధతో ప్రాధేయ పడుతున్నారు. తల్లిదండ్రుల ఆవేదన గుర్తించిన వైస్సార్‌సీపీ యువ నాయకులు కల్లూరి రాజారెడ్డి తక్షణ ఆర్థిక సహాయంగా ఐదు వేల నగదును తల్లిదండ్రులకు అందజేశారు.

భూ సమస్యలను పరిష్కరించాలి- రైతు సంఘం

ఉదయగిరి, మార్చి 30, ప్రభాతవార్త : రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తక్షణమే పరిష్క రించి వారిని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య తహసీల్దార్ ఎల్.రామ్మోహన్‌కు లబ్దిదారులతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామాలలో రైతులు అదంగల్‌లో 1 బీలో ప్రస్తుత రైతులు పేర్లు మారి అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, వాటని తక్షణమే పరిష్కరి ంచాలన్నారు. గతంలో జరిగిన రీ సర్వే తో రిజిస్ట్రే షన్ చేసుకున్న లబ్దిదారులు కూడా అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత 1బి, అదంగల్ పాస్ బుక్‌లు వచ్చాక కూడా జరిగిన రీ సర్వేలో ప్రస్తుత రైతు పేర్లు మార్పు చెందా యని దానితో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయ కులు కాకు వెంకటయ్య తహసీల్దార్‌ను కోరారు.

సర్వాయి పాలెం గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం

కావలి, మార్చి 30 ప్రభాతవార్త : నెల్లూరు పట్టణం నివా సులు, సంయుక్త సేవాసంస్థ సభ్య లైన కె.శ్రీని వాసరావు వారి కుమా రుడు కె.సాయి చైతన్య సహకారంతో కీశే. ఎస్‌సి.లలిత, వారి కుమారుడు కీశే.జైసాయిరం బావన్‌ల జ్ఞాపకార్థంగా సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో పట్టణ పరిసర ప్రాంతమైన సర్వాయి పాలెం గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థచే పేదలకు అన్నదానం నిర్వహించి ఆకలి తీర్చిన శ్రీనివాసరావు కుమారుడు సాయిచైతన్యలకు దన్యవాదాలు తెలిపారు. అలాగే కీశే.ఎస్‌సి.లలిత, వారి కుమారుడు జైసాయిరాం భావన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ విద్యార్థులు స్వాతి మైష పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపీణి



బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త అర్బన్ ఏరియాలోని పూలతోట గిరిజన కాలనీలో ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద భారతీయ జనతాపార్టీ బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆద్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు నిరుపేదలకు 20 ఉచిత గ్యాస్ కన్షెన్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతాపార్టీ జిల్లా మహిళా మోర్చ అద్యక్షురాలు చిలకల ప్రవీణారెడ్డి పాల్గొని మాట్లాడారు భారతదేశంలో ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చిన మహా నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని కొనియాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ పంపీణి చేస్తు వారి కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మహిళా మోర్చఉపాద్యక్షురాలు కరణం సుభాషిణి మాట్లాడుతు భారతదేశాన్ని పొదరహిత భారతదేశంగా చూడాలని భారతదేశంలో ఏ ఒక్క మహిళ కూడా పొగ వల్ల అనారోగ్యం బారిన పడకూడదని 2014 నుంచి ఇప్పటి వరకు 1 2 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్ నిరుపేదలు ఇచ్చిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు రామిశెట్టి రమణమ్మ, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, బిజెపి జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి గాలి లక్ష్మీకుమారి, కో ఆపరేటివ్ బ్యాంకు సభ్యులు మాచవరం శ్రీనివాసులు, అర్బన్ ప్రదఆన కార్యదర్శి గోలి సురేంద్ర, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి మహిమలూరు ప్రవీణ్‌కుమార్, అర్బన్ కార్యదర్శి బొందిలి శాలినిరాణి,అర్బన్ కార్యదర్శి గాదంశెట్టి సురేష్ గ్యాస్ లబ్దిదారులు పాల్గొన్నారు.

తినే ప్రతి ధాన్యపు గింజపై రైతు పేరు

- దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ కానుంది
- కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం..
- వారి గౌరవాన్ని ఇనుమడింపజేస్తాం..
- విద్యార్థులకు సరఫరా చేసే సన్న బియ్యం బ్యాగులపై రైతులు వివరాలతో ప్రత్యేక క్యూఆర్ కోడ్
- చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాకు డోకా లేదు
- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రికార్డు స్థాయిలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తాం
- రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా రైతులకు అత్యంత గౌరవం ఇచ్చిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ మీద వారి పేరు ఉండేలా, ఎక్కడ పండించిందో తెలిసేలా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను ముద్రించి రైతుల శ్రమను భావితరాలకు తెలిసేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలల్లో, 400 కు పైగా సంక్షేమ వసతి గృహాల్లో రైతుల పండించిన సన్నబియ్యాన్ని పిల్లలకు అందించడం ద్వారా, వారు తింటున్న భోజనం తాలూకా ధాన్యం ఎవరు పండించారో తెలిసేలా బియ్యం సరఫరా బ్యాగులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ మోడల్‌ను దేశంలోనే మొదట అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుంది చెప్పారు. ఈ పద్ధతి దేశానికి రోల్ మోడల్ కానుందని అన్నారు. ఖరీఫ్ ధాన్యం ఆలస్యంగా కొనుగోలు చేస్తున్న నెల్లూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి, సోమవారం ఆయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో రైస్ మిల్లర్లు, రైతులు, జిల్లా అధికారులతో మనోహర్ 3 గంటల పాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. జిల్లాలో ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాల సమస్య, గోనె సంచుల సమస్య ఉందని దీని పరిష్కరించేలా సమష్టిగా పని చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం మీడియాతో మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం. గత ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మూడు సంవత్సరాల కాలంలో కనీసం ఒక్క ధాన్యపు గింజ కొనలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేవలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే సేకరించాం. ఈ ఏడాది రెండు లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెట్టుకున్నాం. దానికి అనుగుణంగా ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరించాం. మరి కొద్ది రోజుల్లో అనుకున్న లక్ష్యం చేరుకుంటాం. చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఖరీఫ్‌లో రాష్ట్రం మొత్తం మీద 51 లక్షల మెట్రిక్ టన్నులను కూటమి ప్రభుత్వం సేకరించింది. ధాన్యం సేకరించడమే కాదు 24 గంటల్లో రైతు ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ చేసి రైతులకు అండగా ఉన్నామని చాటాం.

– సమస్యలు అన్ని పరిష్కరిస్తాం.. ధాన్యం సేకరణ ను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాం. రవాణా శాఖ ఉప కమిషనర్‌తో చర్చించుకుని అదనపు వాహనాలు ఏర్పాటు చేసి, సమస్యను తీరుస్తాం. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీల విషయంలో ఇబ్బందులు పడుతున్నట్లు సమీక్ష సమావేశంలో తెలిపారు. వారి సౌలభ్యాన్ని, రైతులకు వారు మరింతగా ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఉన్న 1:2 బ్యాంకు గ్యారంటీ ను సవ

ఘనంగా పిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త : పీఎస్సార్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పినందుకు చాలా సంతోషంగా ఉందని, వారి అభిమానానికి శతకోటి వందనాలు అని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తెలిపారు. పారిశ్రామిక వేత్త పొణకా శివకుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్.ఎం.యూ నాయకులు గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో ఉన్న వారి నివాసానికి చేరుకున్నారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, శివకుమార్ రెడ్డి దంపతులకు నాయకులు పూలమాల వేసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం శివకుమార్ రెడ్డిచే వారు కేక్ కట్ చేయించారు. నాయకులు ఆయనకు తీపి తినిపించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి మా వంతు సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. అలాగే యూనియన్ నాయకులు ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ మా యూనియన్‌కు గౌరవాధ్యక్షుడుగా ఉన్న శివకుమార్ రెడ్డి తమ కెంతో చేయూత అందిస్తూ అండగా ఉన్నారన్నారు. ఆయన మరెన్నో పుట్టిన రోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ ఖాదర్ బాషా, డిపో సెక్రటరీ ప్రవీణ్, నాయకులు అహ్మద్ బాషా, ఉమా మహేశ్వరి, పార్వతి, శివ, భాస్కర్, హుస్సేన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి నిధులు స్వాహా...! ఆవేదనలో పొదుపు మహిళలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త : శ్రీనిధిలో రుణాలు తీసుకొని తిరిగి చెల్లించినా.. డిఆర్డిఏ సిబ్బంది చేతివాటంతో పొదుపు మహిళలు లబోదిబోమంటున్నారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు ఈ మేరకు వారు ఆవేదనను విన్నవించుకున్నారు. సంగం మండలం మర్రిపాడు చెందిన శ్రీ వీరాంజనేయ, శ్రీ హనుమాన్ శ్రీలక్ష్మి పొదుపు సంఘాలు శ్రీనిధి ద్వారా ఒక్కో సంఘానికి నాలుగు లక్షల మేర రుణాలు పొందారు. శ్రీ లక్ష్మి పొదుపు సంఘం వారు తమకు మూడు లక్షలు సరిపోతాయని మిగిలిన లక్షణం తిరిగి చెల్లించి ఈ మేరకు తీర్మానం కూడా చేసుకున్నారు.. కానీ శ్రీనిధిలో చెల్లించిన లక్ష కూడా బకాయిగా చూపించడంతో వారు ఆవేదన చెందుతున్నారు. అలాగే శ్రీ హనుమాన్ పొదుపు సంఘం వారు నెల నెల సక్రమంగా శ్రీనిధికి కట్టాల్సిన నగదు చెల్లిస్తున్న మరో మూడు నెలలు చెల్లించాలంటూ బకాయి చూపుతోంది. శ్రీ వీరాంజనేయ సంగతి కూడా ఇలానే జరుగుతుంది. నెలనెలా చెల్లించిన రసీదులు ఉన్నా కూడా శ్రీనిధిలో బాకీ చూపడం పై వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు.

సంఘ బంధ నిధులు గోల్మాల్ పై విచారణ చేపట్టాలి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త : రాపూర్ మండలం తెగ చర్ల గ్రామ సంఘ బంధం నిధులు గోల్మాల్ పై విచారణ చేపట్టారని పొదుపు మహిళలు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను కోరారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వారు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సంఘ బంద అధ్యక్షురాలు, రాపూర్ ఏపిఎం సహాయ సహకారాలతో నిధులు గోల్మాల్ చేసిందన్నారు. సంఘ బంధ నిధులు గోల్మాల్పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని వారు కోరారు.

ఉచిత బస్సులలో దివ్యాంగులకుకేటాయించిన సీట్లను, దివ్యాంగులను కేటాయించాలి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త : సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల రోజున దివ్యాంగుల శక్తి సమస్యల మీద, డిఆర్ఓ విజయ్ జయ్ కుమార్‌కుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చెల్లా మోహన్ మాట్లాడుతూ దివ్యాంగుల శక్తి, ఉచిత బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లను ఇవ్వకుండా, దివ్యాంగులను కించపరిచే విధంగా మాట్లాడుతూ గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షులు ఎస్‌కె సుభాన్ భాష మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులు ఉచిత బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లను ఇవ్వకపోగా కించపరుస్తూ మాట్లాడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసే దిశగా బస్సు కండక్టర్ గారు బాధ్యత వహించాలని, అలాగే కండక్టర్ జవాబుదారీతనంగా వ్యవహరించని పక్షంలో కండక్టర్ మీద కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్ధపు మాటలతో దివ్యాంగుల సమాజాన్ని మోసం చేసిందని, దివ్యంగుల సమాజం మీద సవతి తల్లి ప్రేమ మాకు వద్దు బాబు అని ఎద్దేవా చేశారు. నిజంగా దివ్యాంగుల సమాజం మీద చిత్తశుద్ధి ఉంటే అందరితో పాటు దివ్యాంగులను చూడడం మంచి పద్ధతి కాదని, ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు అని మీరే చెప్పి అబద్ధాలను అందంగా చిత్రీకరించి పదేపదే చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపిఎస్ఆర్‌టిసి సంస్థలో నడుపుతున్న 16 రకాల బస్సు సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి తల్లి ప్రేమను చూపించాలని, ఏపిఎస్ఆర్‌టిసి కాంప్లెక్స్‌లలో వాహనాల పార్కింగ్ నిర్వహణ, షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపులను దివ్యాంగులకు కేటాయించి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు తడ ప్రభు, ఎస్‌కె జక్కావుల్లా, రాజేశ్వరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు ను సత్వరమే పరిష్కరించాలి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్‌కి భూ సమస్యలును సత్వరమే పరిష్కరించాలని న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవిన్యూ క్లినిక్‌లు ద్వారా భూ సమస్యలు ను సత్వరమే పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించి జిల్లాని భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ కుమార్ బాబురావు వెంకటేశ్వర్లు ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

బడి బువ్వ బాగుంది

– ఐవిఆర్ఎస్ సర్వేలో 75 శాతానికి పైగా సంతృప్తి

కోట, మార్చి 30 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థుల తల్లిదండ్రులు 75 శాతానికి పైగా సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత, రుచి శుచి బాగున్నాయని కితాబిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అమలు చేస్తున్న పథకం రూపురేఖలు మార్చింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు మార్చి పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి సన్న బియ్యంతో అన్నం అందిస్తున్నారు. వారంలో ఐదురోజులు గుడ్డు, మూడురోజులు రాగి జావ, చిక్కీలను పిల్లలకు అందజేస్తున్నారు. శనివారం తీపి పొంగలి ఇస్తున్నారు. మెనూ పక్కాగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ సత్ఫలితాలనిచ్చే పాఠశాలలకు వచ్చే పిల్లల సంఖ్య పెరుగుతుంది. ఈ విషయమై జిల్లా పరిధిలో ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా తల్లిదండ్రుల అభి.ప్రాయాలను ప్రభుత్వం సేకరించింది. భోజనం బాగుందని, పిల్లలు తృప్తిగా తింటున్నారని, మూడువ ంతులకు పైగా సంతృప్తి వ్యక్తం చేశారని ఎంఇఓ-1 శిరీష, ఎంఇఓ-2 మస్తానయ్య తెలిపారు.

ధాన్యం సేకరణలో దోపిడీని అరికట్టాలి

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 30, ప్రభాతవార్త : జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి అన్యాయం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ నేత మిడతల రమేష్ అన్నారు. దీనిపై ఆయన జనతా వారధి కార్యక్రమంలో బాగంగా సోమవారం పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తేమ పేరుతో మిల్లర్లు దోపిడీకి తెర తీశారన్నారు. ఇందుకోసం పుట్టికి 120 కేజీల ధాన్యాన్ని మిల్లర్లు ఉచితంగా సేకరిస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులకు మిల్లర్లకు రైతులకు మధ్య సమన్వయ లోకం స్పష్టంగా కనపడుతుందని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కందికట్ల ఆజేశ్వరి, నరాల సుబ్బారెడ్డి, సుజనా, నాగలక్ష్మీ, పద్మ, విజయశ్రీ, ఏవీ సుబ్బయ్య, సునీల్‌రెడ్డి, ముజీబ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 4 ఫిర్యాదులు నమోదు

– వినియోగదారుల సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు – ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహణ – ఫిర్యాదుల పరిష్కారంలో 92 శాతం పరిష్కారం

నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త – వైద్యం : విద్యుత్ భవన్, నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 4 ఫిర్యాదులు అందినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. అందిన ఫిర్యాదులు ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు, బిల్లింగ్ సమస్యలు, లోఓల్టేజి, నూతన సర్వీసు సంబంధిత సివిల్ వివాదాలు తదితర అంశాలకు సంబంధించినవని తెలిపారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే పంపించి, పరిష్కారం అనంతరం ఫొటోలతో కూడిన నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం 03-11-2025న ప్రారంభం అయిందని, ఇప్పటి వరకు 89 ఫిర్యాదులు అందగా, అందులో 82 సమస్యలను(92శాతం) పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన సమ స్యలు ప్రధానంగా రెవెన్యూ విభాగానికి సంబంధించినవి, కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్ వివాదాలు, వినియోగదారులు ఎస్టిమేషన్‌కు సంబంధించి చెల్లింపులలో ఆలస్యం, పాలసీ అంశాలు తదితర కారణాల వల్ల కొనసాగుతున్నాయని వివరించారు. ఇక డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు 98 ఫిర్యాదులు అందగా, వాటిలో 73 సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకొని అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు స్వయంగా వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తున్నారని చెప్పారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించడం శాఖ యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టెక్నికల్) శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు తిరుపతయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను పరిశీలించిన కావలి డిఎం

జలదంకి, మార్చి30, ప్రభాతవార్త: కావలి ఆర్‌టిసి డిపో మేనేజర్ ఆదినారాయణ సోమవారం జలదంకి బస్టాండ్‌ను పరిశీలిం చారు. స్టాండ్ వెనుకభాగంలో వున్న బాత్‌రూములు ,బోర్‌లు మరమ్మత్తులకు గురై నిరుపయోగంగ వున్న నేపద్యంలో బిజెపి సీనియర్‌నేత చల్లా హన ుమారెడ్డి వాటిని ఉపయోగంలోకి తీసుకు రావలని మేనేజర్‌ను కోరారు.దీంతో బస్టాండ్‌కు వచ్చిన ఆయన పరిశరాలు, తదితరా లను చూసి ఆవరణలో అనుమతిలేకుండ ఏర్పాటుచేసివున్న ప్లెక్సీలను వెంటనే తొలగింపజేశారు. బస్సులు కూడ బస్టాండ్ లోపలికి వచ్చి వెళ్ళేవిదంగ చర్యలు తీసుకుంటామని అన్నారు..అలాగే మరమ్మత్తులకు గురైవున్న వాటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకొస్తామని చెప్పారు..స్టాండ్ ఆవరణ పరిశుబ్రంగ చూసుకోవాలని స్వీపర్‌కు సూసించారు.గతంలో బస్టాండ్ ఆలన పాలనలేక కునారిల్లు తున్న వైనంపై స్థానిక బిజెపి నేతలు ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి విన్నవించారు.దీంతో స్పందించిన సురేష్‌రెడ్డి వెంటనే జలదంకికి విచ్చేసి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిఎంను ఆదేశించారు .అప్పటినుంచి డిపో రూపురేఖలు మరాపోయిన నేపద్యంలో గ్రామస్తులు సంతోషం వ్యక్తంచే శారు.తిరిగి బాత్‌రూములు బోర్‌లుకూడ ఉపయోగంలోకి రానున్నామని తెలిసి స్థానికులతోపాటు ప్రయా ణీకులు హర్షం వక్తంచేస్తున్నారు.డిఎం వెంట అసిస్టెంట్ మేనేజర్ కల్పన,ఎడిసి రవిప్రకాష్ తదితరులు వున్నారు.

ప్రకృతి ఆకుకూరలు తింటే ఆరోగ్యం : తహశీల్దార్

కొడవలూరు, మార్చి 30 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు, పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ బృందం ఏర్పాటు చేసిన స్టాల్ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వినియోగదారులకు నేరుగా పంటలను అమ్మే విధానాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కెమికల్స్ ఉపయో గించి పండించే పంటల కంటే పకృతి వ్యవసాయంతో పండించిన పంటలు శరీరానికి హానికరం కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు. రైతులు ఎక్కువగా పకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని, వినియోగదారులు కూడా ఇలాంటి ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, ప్రకృతి వ్యవసాయ ఎంటీ శ్రీకాంత్, యూనిట్ ఇన్చార్జ్ కవితారాణి, ఐసీఆర్పీఎస్ సిబ్బంది అనుష, రవీంద్ర, ఖాసీంబీ, శ్రావణి, అర్చన, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణ పై ఫిర్యాదు

కొడవలూరు, మార్చి 30 ప్రభాతవార్త : మండలంలోని తలమంచి గిరిజన కాలనీలో స్థల ఆక్రమణ వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. కాలనికి చెందిన ఈగ సంజీవయ్య తనకు చెందిన సుమారు 13 అంకణ ములు స్థలాన్ని ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించి, అక్కడ ఇల్లు నిర్మించి అనంతరం చర్చిగా మార్చేశాడని ఆరోపిం చారు. అంతేకాకుండా, ఆ ప్రదేశంలో అసభ్యకర కార్యకలాపాలు జరుగుతున్నాయని సంజీవయ్యతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు సోమవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించి తమ గోడును తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన తహ శీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారిని సర్వేకు పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కోవూరు, మార్చి 30 పభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆ దర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగ న్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వై జర్ ఉమా అన్నారు. కోవూరులోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సోమ వారం ఆమె ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రం లో ప్రతి నెల 10వ తేది లోగా చిన్నారుల బరువు, ఎత్తు తూచి ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పక అందజేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

గీతాంజలిలో 8వ జాతీయ సదస్సు విజయవంతం

కోవూరు, మార్చి 30 పభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ టెక్నాలజీ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అనే అంశంపై 8వ జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను ఇంజనీ రింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇం జనీరింగ్‌లో వస్తున్న మార్పులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 112 మంది విద్యార్థులు , ఒక అధ్యాపకుడు పాల్గొని తమ పరిశోధన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ముత్తుకూరు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా వేదిక

ముత్తుకూరు, మార్చి 30, ప్రభాతవార్త ముత్తుకూరు ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో సోమవారం ప్రజా వేదిక నిర్వహించారు. ముత్తుకూరు మండలంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025 మార్చి 9వ తేది నుంచి 2026 మార్చి 26వ తేది వరకు జరిగిన సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా వేదికను ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామా) రూప్ కుమార్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్, విజయలక్ష్మి, ఏపిడి గాయత్రి దేవి, క్వాలిటీ కంట్రోల్ జే ఈ ఖలీల్, ఏపీఓ మధు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

సర్వేపల్లి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విద్యార్థులకు ఉచిత అద్దాలు, మందుల పంపిణీ

నెల్లూరు రూరల్ మార్చి 30 ప్రభాతవార్త : బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సర్వేపల్లి సేవా సమితి ఆధ్వర్యంలో, మల్టీ పర్పస్ సోషల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు మందులు అందజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. కేవలం విద్యార్థులకే కాకుండా, పాఠశాల ఉపా ధ్యాయ బృందానికి కూడా కంటి పరీక్షలు నిర్వహించడం ఈ శిబిరం ప్రత్యేకతగా నిలిచింది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారు విద్యలో ముందుకు సాగగలరనే భావనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వా హకులు పేర్కొన్నారు. శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శేషు, సర్వేపల్లి సేవా సమితి అధ్యక్షులు దూడల సుధీర్ శర్మిల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జశ్వంత్, మేడం శశికళ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

'పేట'లో స్వచ్ఛరథం వాహనం ప్రారంభం

అనుమనముద్రంపేట, మార్చి30, ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండల అభివృద్ధి కార్యాలయంలో స్వచ్ఛరథం వాహనాన్ని ఎంపిడి పి.ప్రసన్నకుమారి,డిప్యూటీ ఎంపిడిఓ మునిరత్నం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛరథం ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి పంచాయతీలో షెడ్యూల్ ప్రకారం తిరుగుతుందని , ప్రతి కుటుంబం నుంచి వచ్చే ప్లాస్టిక్ , అట్టలు, ఇనుము సేకరించి వాటికొలతలను పట్టి స్వచ్ఛంథంలో ఉన్న నిత్యావసరాలకు సంబంధించిన వస్తువులు ఇస్తారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎంపిడిఓ తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్గదర్శి బంగారు కుటుంబాల ఆనందాల వేదికగా పి4

ఆత్మకూరు, మార్చి30, ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్‌కార్యాలయంలో పి4 కార్యక్రమాన్ని సోమవారం బంగారు కుటుంబాల అభిమానం, ఆప్యాయతల మధ్య ఆనం లీలాకైవల్యారెడ్డి ప్రారంభించారు. తమ కుటుంబాల ఉన్నతికి మార్గదర్శిగా చెయ్యి పట్టుకొని నడిపించిన లీలా కైవల్యారెడ్డి కి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. తనకు కాలు ఏర్పాటు చేసి నడిపించి బాధల నుండి విముక్తి పొందిన బాలుడు బొమ్మిరెడ్డి బాలు ఆనందం ఒక వైపు, రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు ఆడబిడ్డలను బాధల నుండి తప్పించిన సంతోషం ఒక వైపు ఇలా ఆనం కైవల్యారెడ్డితో బంగారు కుటుంబాల అనుబంధాల వేదికగా ఆత్మకూరులో పి4 కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పి4 కార్యక్రమ ఇంటరాక్షన్‌లో ఆనం కైవల్యారెడ్డి పాల్గొన్నారు. సిఎం పిలుపుతో తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డి స్ఫూర్తితో పి4 మార్గదర్శిగా ఆత్మకూరు నియోజకవర్గంలో పి4 బంగారు కుటుంబాల అభ్యున్నతికోసం చపట్టిన కార్యక్రమాలను ముఖ్యమంత్రికి ఆమె వివరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న పి4 కార్యక్రమ సృష్టికర్త, అమరావతి అభివృద్ధి ప్రధాత అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 2025 మే1న ఆత్మకూరు పర్యటనలో సిఎం ఇచ్చిన పిలుపుతో ప్రేరణ పొందిన కైవల్యారెడ్డి ఆత్మకూరు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన బాలుడిని దత్తత తీసుకొని జైపూరుకృత్రియ కాలు ఏర్పాటు చేయించామని, బాలుడి విద్యాభ్యాసానికి అవసరమైన కాలేజీ ఫీజులుకూడా తాము భరిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకొని వారికి అండగా నిలుస్తున్నా మన్నారు. సోమశిల గ్రామాన్ని దత్తత తీసుకొని పేదలకు సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నా మన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కోసం నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించామన్నారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నా మన్నార

హనుమంతుడి వాహనంపైన కోదండరాముడు

బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరా ముని బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం కోదండరాముడు హనుమంతుడి వాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దోడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈకార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి , బెజవాడ శ్రీనాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో పాతగుడిపల్లి కాలువకు మోక్షం

బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త అనేక సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉన్న పాత గుడిపల్లి కాలువకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి చొరవతో కాలువకు మంచి రోజులు వచ్చాయి. పాత గుడిపల్లికాలువ పూడిపోయి దోమల ఖర్మాగారంగా తయారైంది. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఈ కాలువ పరిస్థితి ఎవ్వరు పట్టించుకోలేదు. వాసవీ నగర్ ప్రజలు ప్రధానంగా తీవ్ర ఇబ్బందులు పడేవారు ఈవిషయమై కౌన్సిలర్ రాచూరు సత్యం, ఆప్రాంత ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆమె గుడిపల్లి కాలువ నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయించారు. దీంతో ఈ కాలువ నిర్మాణం ప్రారంభించారు. పుట్ట సమీపంలో నూతనంగా ఒ బ్రిడ్జి నిర్మాణం చేయించారు. మరో బ్రిడ్జి చిన్నదిగా ఉండడంతో దానిని తీసి వేసి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారు. ప్రస్తుతం 2 వందల మీటర్ల కాలువ నిర్మాణం చేపడున్నట్లు కౌన్సిలర్ రాచూరు సత్యం తెలిపారు. ఇది పూర్తి అయితే మిగిలిన డ్రైన్ సులభ కాంప్లెక్స్ వరకు కూడా నిధులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాచూరు సత్య నారాయణ మాట్లాడుతు అడిగిన వెంటనే డ్రైన్ మంజూరు చేసిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి, మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పేడూరులో రైతుల సమస్యలపై మంత్రి సమీక్ష

- మిల్లర్ల అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హామీ

తోటపల్లి గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త మండలంలోని పేడూరు పిఎసిఎస్ పరిధిలో సోమవారం రైతుల సమస్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, పౌరసరఫరాల శాఖడైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, దళారులు తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, ప్రతి 100 కేజీలకు అదనంగా ధాన్యం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోతాలు సమకూర్చడం, జీపీఎస్ విధానంలో మార్పులు చేయడం, సరైన కొలతలు అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతుల సమస్యలను మంత్రికి వివరంగా తెలియజేశారు. మిల్లర్ల అక్రమాలను అరికట్టాలని, రైతులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. రైతుల సమస్యలను సమగ్రంగా సేకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మిల్లర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, స్థానిక సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరిస్తామని తెలిపారు. సామూహిక కళ్లాల ఏర్పాటు అంశం కూడా పరిశీలనలో ఉందని వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారులు, టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర, జాఫర్ సాహిబ్, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఏఎంసి డైరెక్టర్ వాణి భవాని నాయుడు, వరిగొండ చిన్న బాబిరెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, గూడూరు నారాయణ, పీవీ రమణమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో చెందోడు పశువైద్యశాల

కోట, మార్చి 30 ప్రభాతవార్త కోట మండలం చెందోడు గ్రామంలోని పశువైద్యశాలను 1963వ సంవత్సరంలో నిర్మించారు. అప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఏ మాత్రం వర్షం కురిసినా ఆసుపత్రి లో రికార్డులు, మందులు తడిసిపోతుంటాయి. ఈ ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు విలువ చేసే పశువుల మందులు ఉన్నాయి. ఈ భవనాన్ని తొలగించి నూతన భవనం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను కోరుతున్నారు.

రైతుల ఇబ్బందులపై దృష్టి సారించాలి

- మంత్రికి బీజేపీ నేతల వినతి

కోవూరు, మార్చి 30 పభాతవార్త : ఆరుగాలాలు కష్టించి పనిచేసిన రైతులు గిట్టుబాటు ధర లేక మిల్లర్లు మోసాలు భరించలేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనిపై మంత్రి దృష్టి పెట్టాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు సోమవారం ఇనమడుగు గ్రామానికి వచ్చిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు టి. మోహన్ మాట్లాడుతూ తేమశాతం వలన రైతులు నేష్టపోకుండా మొబైల్ డ్రైయ్యర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లు తేమశాతం పేరుతో రైతు నుంచి పుట్టికి 120 కిలోలు అదనంగా తీసుకుంటున్నారని మంత్రికి వివరించారు. మూడు వారాల కిందట బహిరంగ మార్కెట్‌లో రైతుకు మంచి ధర ఉండేదని, ప్రస్తుతం ఆ ధర పూర్తిగా పడిపోయిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరిగా గోతాలు, లారీలు ఉండవని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించిన మంత్రి వెంటనే దీనిపై దృష్టి పెడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నేతలు చేవూరు వినయ్ నారాయణ, హర్షవర్ధన్, పార్లపల్లి వెంకట మహేష్, కోవూరు మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకట సుబ్బారావు, వంశీ కృష్ణ, చక్రవర్తి నలగడ్డ శ్రీహరి, తదితరులు ఉన్నారు.

వరి కంకుల మాలతో మంత్రి, ఎమ్మెల్యేకు ఘన సన్మానం

కోవూరు, మార్చి 30 పభాతవార్త : తొలిసారిగా కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి విచ్చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను వరి కంకుల మాలతో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌రెడ్డిలు ఘనంగా సత్కరించి వెంకటేశ్వరుని ప్రతిమ, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, తోట రామచంద్రారెడ్డి, బద్దిపూడి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ మోహన్, ఎస్‌కే సుభాన్, నరేంద్రరెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా, శ్రీనివాసులు, నాగరాజు, ప్రేమ్‌కుమార్, సీనయ్య, తదితరులు ఉన్నారు.

మంత్రి నాదెళ్లను కలిసిన జనసేన నేత చిరమణ సురేష్

బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త మంత్రి నాదెళ్ల మనోహర్‌ని టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌తో కలిసి బుచ్చిరెడ్డిపాళెం జనసేన నాయకుడు చిరమణ సురేష్ కలిశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ గురించి ఆరాతీశారు. సురేష్ 5 వందలు సభ్యత్వాలు చేసిన విషయం తెలియజేయగా మంత్రి అభినందించారు. జనసేన పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ వ్యవస్థాపకులు ,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని పోవాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ

వింజమూరు, మార్చి 30, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ 1న వింజమూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నెల్లూరుజ ఇల్లా ఎస్పీ డాక్టర్ వెజండ్ల సోమవారం వింజమూరులో పర్యటించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జీవీకేఆర్ ఎస్టీ కాలనీ సమీపంలో ఏర్పాటు అవుతున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. హెలిప్యాడ్ నుండి వాహనాలు ఎటువైపుగా వెళ్లాలి ఎక్కడ పార్కింగ్ చేయాలి తదితర విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు పకడ్బందీగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశానికి ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు డీఎస్పీ శ్రీధర్ , కలిగిరి సీఐ వెంకట నారాయణ, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా నేతలు

వింజమూరు, మార్చి 30, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ ఒకటో తేదీ నవింజమూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వింజమూరుకు విచ్చేసిన జిల్లా ఎస్పీ అజిత వెజండ్లను నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ అజిత వెజండ్ల పాత్రను టెలికాం బోర్డు డైరక్టర్ తాటికొండ అనూష, సీతారాంపురం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి, కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చిమ్మిలి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక మాజీ అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మి, సీతారాంపురం సర్పంచ్ కొడవకంటి భాగ్య కుమారి, కొండాపురం తెలుగుదేశం పార్టీమాజీ మహిళా అధ్యక్షురాలు కుంకు జయమ్మలు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

కృష్ణచైతన్య మోగా క్యాంపస్‌డ్రైవ్‌కు విశేషస్పందన

-ఉద్యోగాలకు ఎంపికైన 110 మంది విద్యార్థులు

నెల్లూరు,మార్చి30 ప్రభాతవార్త-విద్య సోమవారం నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మోగా క్యాంపస్‌డ్రైవ్‌కు అభ్యర్థుల నుండి విశేషస్పందన లభించింది.ఈ ఎంపికల్లో 500మందికి పైగా విద్యా ర్థులు పాల్గొనగా మైక్రోసాఫ్ట్‌కు 35మంది, జూన్నసోలార్ సర్వీసెస్‌కు 60మంది, నమో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌కు 15మంది మొత్తంగా 110మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. ఈ సదర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్స్,డాక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి లు మాట్లాడుతు డిగ్రీ విద్యార్హతతో విద్యార్థులు ఉద్యోగులుగా అర్హత సాధించేందకు అవసరైన శిక్షణను చదువుతో పాటూ ఇవ్వటం జరుగుతుందన్నారు. కేవలం ఈ ఏడాదిలోనే 500మందికి పైగా విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైయ్యారని పేర్కొన్నారు. ఇంకా మరెన్నో కంపెనీలతో చర్చిస్తున్నామని, మరి కొన్న సంస్థలతో ఎంఓయూలు చేసుకోవటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింతమంది విద్యార్థులను ఉద్యోగులుగా చూడాలన్నదే తమ ధ్యేయమని ఇందుకోసం నిరంతంకష్ట పడుతున్న సిబ్బందికి వారు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉద్యోగాలకుఎంపికైన వారికి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి, రామాంజనేయులు, ప్రిన్సిపాల్ నాగయ్య, రఘుకుమార్, సిబ్బంది భాను చంద్రారెడ్డి, పి.కీర్తి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఇంటర్‌మీడియట్ బైపిసి కోర్సు

అల్లూరు, మార్చి 30 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయితీ పరిధిలోని దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ నందు వచ్చే విద్యాసంవత్సరానికి ఇంటర్ మీడియట్ బైపిసి గ్రూప్ ప్రారంభిస్తున్నామని ట్రస్ట్ ఛైర్మెన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సద్గురు మదుసూదన్, సాయిస్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు డిఎస్ఆర్ ట్రస్టులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సుధా కర్‌రెడ్డి మాట్లాడుతూ డిఆఎస్ఆర్ ట్రస్టులో వచ్చే ఏడాది నుండి ఇంటర్‌మీడియట్ బైపీసి గ్రూపు విద్యను శ్రీ సత్యసాయి లోక్ సేవా గురుకుల వారి సహకారంతో ఎన్ఐఎఎస్ సిలబస్(నేషనల్ ఇన్‌స్ట్యూట్‌ఆఫ్ ఓపెన్ స్కూలింగ్)తో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తామని అర్హత సాధించిన 30మంది విద్యార్థులకు ఇంటర్ బైపిసీ విద్యతో పాటు నీట్ కోచింగ్ ఉచితంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు మదుసూదన్ సాయి మెడికల్ కాలేజ్‌లో ఉచితంగా ఎంబీబీఎస్, నర్సింగ్, పార్మా మెడికల్ బీఎస్సి, ఎంఎస్సి, పిహెచ్‌డి కోర్సులతో పాటు హాస్టల్ వసతి కల్పిస్తామని కోర్సులు పూర్తి చేసుకొన్న విద్యార్థులకు ట్రస్టు ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా త్వరలో డిఎస్ఆర్ ట్రస్టు సత్యసాయి లోక్ సేవా ట్రస్ట్ సహకారంతో ఉన్నత విద్య సేవలు అందించేందుకు ట్రస్ట్ ఆవరణంలో 50పడకల ఆసుపత్రి ఎలాంటి అపరేషన్‌లు అయినా ట్రస్ట్‌చే పూర్తిగా ఉచితంగా చేపడుతామని తెలిపారు. మెరుగైన వైద్యసేవలు కోసం బెంగుళూరులోని సత్యసాయి సేవా ట్రస్టులో ఉచితంగా వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదుసూదన్ సాయిస్కూల్ తెలంగాణ ఛైర్‌పర్సన్ పూర్ణిమ శంకర్, డిఎస్ఆర్ ట్రస్టు సభ్యులు దేవిరెడ్డి, దశరథరామిరెడ్డి, ట్రస్టు అడ్మిన్ మేనేజర్ అనీల్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత చౌదరి, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్థుల కొనుగోలుపై పన్ను బకాయిలను పరిశీలించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : మేయర్, కమిషనర్‌లు

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 30 ప్రభా తవార్త : ఖాళీ స్థలాలు, స్థిరాస్తుల కొను గోలు సమయంలో ఆయా ఆస్థులపై నగం పాలక సంస్థకు సంబందించిన పన్ను బకాయిలను పరిశీలించుకొని రిజిస్ట్రేషన్ చేయిం చుకోవాలని పన్ను చెల్లించాల్సిన బాధ్యత తప్పనిసరిగా నూతన యజమానులదేనని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేధికలో నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్, కమిషనర్ వైఓ.నందన్‌లు పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను సీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందుకొన్న పిర్యాదులను క్షేత్రస్తాయిలో పరిశీలించి వాటికి శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఖాళీ స్థలాు, స్థిరాస్తులు కొనుగోలు సమయంలో ఆస్థులపై పన్ను బకాయిలను పరిశీలించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గానూ సుమారుగా రూ.200కోట్లు బకాయిలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన వడ్డీ 50శాతం రాయితీ నేటిత ముగియనున్నదని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేధికలో టిడ్కో హౌసింగ్ 8,టౌన్‌ప్లానింగ్ 8, రెవెన్యూ9, ఇంజనీరింగ్ 7, పబ్లిక్‌హెల్త్ 3,సెక్షన్ 1,ఆప్కాస్ 1,మొత్తం 37వినతులను కమిషనర్ స్వీకరించారు. నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు స్వర్ణగ్రామ వార్డు సచివాలయాలఅదనపు కమిషనర్ హిమబిందు,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్, టౌన్ ప్లానింగ్ సి.పి. రఘునాథరావు,ఇంజ నీరిం గ్‌విభాగం, ఈఈలు శేషగిరిరావు,అనీల్,మేనేజర్,రాజేశ్వరి,అన్నివిభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొ న్నారు.

ఇల్ల పంపిణీలో చంద్రబాబు మరో డ్రామా : కాకాని

నెల్లూరు మార్చి 30, ప్రభతవార్త తర్వాత వార్తఇల్ల పంపిణీలో చంద్రబాబు మరో డ్రామాకు తిరదీశారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి ఇల్లు నిర్మిస్తే వాటిని హడా వుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించి మా ప్రభుత్వంలో పేదలకు ఇల్లు ఇచ్చామని చెప్పుకోవడం దా రుణం అన్నారు. 12 వేల కోట్ల రాయితీతో ఇల్లు నిర్మించి పేదలకు ఇచ్చిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కింద న్నా రు.2029 ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు 2014 2019 ఎన్ని ఇల్లు నిర్మించారో చెప్పగలరని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పుడు వరకు ఒక విల్ అయిన భూమి పూజ చేశారా, చంద్రబాబు నాయుడు ధైర్యంగా చెప్పగలరా అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముందు ఒక మాట ఎన్నికల అయిపోయిన తర్వాత మరో మాట చెప్పటం ఆయన అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన జాగుతుంది అవినీతి అక్రమాలు ఎక్కిపోయి డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు మహిళలపై అత్యాచారాలు ఎక్కువ జరుగుతున్న కనీసం పట్టించకపోవడం దారుణం అన్నారు.

ప్రేమ వ్యవహారమే కారణమా..?
ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ అజిత వేజెండ్ల

కొడవలూరు, మార్చి 30 ప్రభాతవార్త : కొడవలూరు మండలం గండవరం పరిధిలో సోమవారం తెల్ల వారు జామున జరిగిన జంట హత్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి.గండవరం-పెద్దపుత్తేడు గ్రామాల మధ్య రహదారిపై ఇద్దరు యువకులు దారుణంగా హత్య చేయబడి కనిపించడం ఆందోళనకు గురిచే సింది.ప్రయాణికులు మృతదేహాలను గమనించి వెంటనే కొడవలూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ దుర్గాప్ర సాద్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

మృతుల గుర్తింపు: పోలీసుల వివరాల ప్రకారం, మృతులు దగదర్తి మండలం పెద్దపుత్తేడు గ్రామానికి చెందిన వెంకటేష్ (29),సం ఘం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బాల వెంకయ్య (28)గా గుర్తించారు. ఇద్దరిపై ఇనుప రాడ్లు లేదా పదునైన ఆయుధాలతో దాడి చేసినట్లు గాయాల ఆధారంగా తెలు స్తోంది.కారణాలపై అనుమానాలు:ఈ జంట హత్యల వెనుక అక్రమ సంబంధాలు లేదా పాత కక్షలు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు వెంకటేషు వివాహితతో సంబంధం ఉన్నట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.ఇదే ఈఘటనకు దారితీసి ఉండొచ్చని భావిస్తున్నారు.

వేగవంతమైన దర్యాప్తు: ఘటనాస్థలానికి క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలు సేకరించింది. నెల్లూరు ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, ఏఎ స్పీ సౌజన్య, రూరల్ డీఎస్పీ ఘట్టమ నేని శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, హత్యలకు గల అసలు కారణాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిజాలు వెలుగులోకి తీసుకువస్తాం" అని తెలి పారు. మృతులు గడ్డి మిషన్ ట్రాక్టర్ కు డీజిల్ నింపేందుకు గండవరం సబ్స్టేషన్ పరిధిలో ఉన్నపెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి డీజిల్ కొనుగోలు చేసి తిరిగి ప్రయాణించే క్రమంలో ఈ ఘటన జరిగింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

కన్నీరుమున్నీరైన కుటుంబాలు

గండవరం జంట హత్యలతో గ్రామాల్లో విషాద ఛాయలు : గండవరం వద్ద జరిగిన దారుణ జంట హత్యలు రెండు కుటుంబాల్లోనే కాదు, పరిసర గ్రామాలన్నిటిలోనూ తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. హత్యకు గురైన యువకుల మృతదేహాలను చూసిన కుటుంబ సభ్యులు బోరు మని విలపించడంతో ఘటనాస్థలం హృదయ విదారక దృశ్యంగా మారింది.

"మా బిడ్డను ఇలా చూడాల్సి వస్తుందా..?" అంటూ తల్లిదండ్రులు ఆర్తనాదాలు చేయగా, అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లలోనూ నీళ్లు తెప్పించింది. బంధువులు, గ్రామస్తులు వారిని ఓదార్చడానికి ప్రయత్నించినా, వారి బాధను తగ్గించడం ఎవరికీ సాధ్యం కాలేదు. ఈ ఘటనతో గండవరం, పెద్దపుత్తేడు సహా పరిసర గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఇంత దారుణం మా ప్రాంతంలో ఎప్పుడూ జరగలేదు" అంటూ స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. హత్యల వెనుక ఉన్న కారణాలపై స్పష్టత రాకపోవడం ప్రజల్లో మరింత ఆందోళనకు దారితీస్తోంది. పోలీసులు త్వరగా నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

మంత్రి నాదెండ్లకు ఘనస్వాగతం పలికిన జనసేన నేతలు

నెల్లూరు,మార్చి30 ప్రభాతవార్త-విద్య నెల్లూరు జిల్లా పర్యటలో భాగంగా నెల్లూరు నగరానికి విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి,జనసేన పార్టీ పిఏసీచైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు జనసేనపార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక మెడివకర్ హాస్పిటల్ నేషనల్‌హైవే వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ , కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ల ఆధ్వర్యంలో ఘజమాలలను క్రెయిన్ సాయంత్రో తీసుకువచ్చి అందరిని ఆశ్చ్యపరిచారు.అలాగే పుష్పకిరీటాన్ని శిరస్సున దరింపచేసి, తల్వార్‌ను మంత్రికి బహుమతిగా అందించి ఘనంగా సత్కరించారు.అలాగే పార్టీ విరమహిళలు మంత్రికి గుమ్మడికాయలతోదిష్టితీశారు. ఈ సందర్భంగా టిడ్కో చైర్మన్ వేములపాటి మాట్లాడుతు ప్రజా సేవకే పూర